# తెలంగాణ రెవెన్యూ

మాసపత్రిక





రెవెన్యూ ఉద్యోగులకే కాకుండా రైతులకు, సాధారణ ప్రజలకు, పాఠకులకు రెవెన్యూ శాఖకు సంబంధించి పూర్తి అవగాహన కల్పించే బాధ్యతను తెలంగాణ రెవెన్యూ మాసపత్రిక తీసుకుంది. అందుకే రెవెన్యూ శాఖ చరిత్ర, కాలానుగుణంగా వచ్చిన మార్పులు, రెవెన్యూ పరిభాష, రెవెన్యూ సేవలు పొందే విధానం, వివిధ స్థాయిల్లోని రెవెన్యూ ఉద్యోగుల అధికారాలు, విధులు, రెవెన్యూ శాఖకు సంబంధించిన వివిధ కేసుల్లో కోర్టులు ఏం చెప్పాయి అనే విషయాలు ప్రతీ నెల ఆర్టికల్స్ రూపంలో పత్రిక అందిస్తోంది. విశ్రాంత రెవెన్యూ ఉద్యోగులు, రెవెన్యూ శాఖ నిపుణులు, న్యాయ నిపుణులు ఈ సమాచారాన్ని అందిస్తున్నారు.

- వి.లచ్చిరెడ్డి, ఎడిటర్
డిప్యూటీ కలెక్టర్

## 2020

### జనవరి

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| | | | 1 | 2 | 3 | 4 |
| 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 |
| 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 |
| 26 | 27 | 28 | 29 | 30 | 31 | |

### ఫిబ్రవరి

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| | | | | | | 1 |
| 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 |
| 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 |
| 23 | 24 | 25 | 26 | 27 | 28 | 29 |

#### సెలవు దినాలు

1. ఆంగ్ల సంవత్సరాది
10. హజ్రత్ సయ్యద్ మహ్మద్ జువాన్‌పురి మహది
14. భోగి
15. సంక్రాంతి
16. కనుమ
26. గణతంత్ర దినోత్సవం
30. శ్రీపంచమి

#### పి.టి. రిజిస్టర్ & 38-ఈ సర్టిఫికేట్

కౌలుదారులకు రక్షణ కల్పించడం కోసం తెలంగాణ కౌలు మరియు వ్యవసాయ భూముల చట్టాన్ని 1950లో రూపొందించారు. ఈ చట్టం ద్వారా రక్షిత కౌలుదారులకు ప్రత్యేక రక్షణలు, మేళ్లు ఉంటాయి. రక్షిత కౌలుదారుల వివరాలను రక్షిత కౌలుదారుల రిజిస్టర్ లేదా పి.టి.రిజిస్టర్‌లో నమోదు చేస్తారు. ఈ రిజిస్టర్‌లో భూమి వివరాలు, భూ యాజమాని వివరాలు మరియు రక్షిత కౌలుదారుని వివరాలు ఉంటాయి. పి.టి రిజిస్టర్ ఆర్డీఓ కార్యాలయంలో ఉంటుంది. ఈ రిజిస్టర్‌లో నమోదు అయిన రక్షిత కౌలుదారులకు తాము సాగు చేసుకుంటున్న భూమిని కొనుగోలు చేసే హక్కు ఉంటుంది. ఈ చట్టంలోని సెక్షన్ 38-ఈ ప్రకారం ప్రభుత్వం నిర్దేశించిన తేదీ నాటికి రక్షిత కౌలుదారులుగా ఉన్న వ్యక్తులను 38-ఈ సర్టిఫికేట్ జారీ చేస్తారు. ఈ సర్టిఫికేట్ పొందితే భూమి యాజమాన్య హక్కులు వచ్చినట్లే. ఫారం 2లో సెక్షన్ 38-ఈ అనుసరించి జారీ చేసే సర్టిఫికేట్ కాబట్టి దీన్ని 38-ఈ సర్టిఫికేట్ అంటారు.

#### ఆక్యుపెన్సి రైట్సు సర్టిఫికేట్ (ఓఆర్‌సి)


ఓఆర్‌సి అంటే తెలంగాణ ప్రాంతంలో ఇనాం భూములు సాగు చేసుకుంటున్న అర్హులైన వారికి ఆంధ్రప్రదేశ్ ఇనాం రద్దు (తెలంగాణ ప్రాంతం) చట్టం - 1955 ప్రకారం ఫారం - 3లో జారీ చేసే స్వాధీన హక్కు పత్రం.

#### పంచనామా

ఏదైనా భూమి వివాదం ఏర్పడినప్పుడు గాని, భూమి స్వాధీన పరుచుకొన్నప్పుడు గాని, అప్పగించేటప్పుడు గాని, సంబంధిత భూమి వద్దనే సంబంధిత వ్యక్తులు, ఇతర గ్రామస్తుల సమక్షంలోనే విచారణ చేయు ప్రక్రియ. ఆ పత్రంపై సంబంధిత వ్యక్తులతో పాటుగా పంచ్ (సాక్షుల)ల సంతకాలు కూడా తీసుకోవాలి

#### సెలవు దినాలు

21. మహాశివరాత్రి





www.udyogakranthi.com వెబ్‌సైట్‌లో అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. ఇంతకాలం ప్రింట్ ఎడిషన్ ద్వారా పాఠకులకు చేరిన తెలంగాణ రెవెన్యూ మాసపత్రిక ఆన్‌లైన్ ఎడిషన్ కూడా ఈ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుంది.



మీ యొక్క సందేహాలు సమాధానాలకు వాట్సాప్ నెం. 80961 77877
e-mail: theeditortelanganarevenue@gmail.com
ద్వారా పంపగలరు

# ఆదిలాబాద్ జిల్లా

**జనాభా:** 7,08,972
**విస్తీర్ణం:** 4153 చ.కి.మీ
**రెవెన్యూ డివిజన్లు:** 2
**మండలాలు:** 18
**మున్సిపాలిటీలు:** 1
మున్సిపల్ కౌన్సిల్, ఆదిలాబాద్
**భూకమతాల సంఖ్య:** 134536
**రెవెన్యూ గ్రామాలు:** 508
**గ్రామ పంచాయతీలు:** 243




**ఆదిలాబాద్ డివిజన్**
**ఆర్డీవో నెం. 9491053611**

| | |
|---|---|
| ఆదిలాబాద్(యు) | 9491053599 |
| ఆదిలాబాద్(రూరల్) | 9491051385 |
| మావలా | 9491054806 |
| భీంపూర్ | 9491004318 |
| తాంసి | 9491053513 |
| తలమడుగు | 9491053514 |
| జైనథ్ | 9491053511 |
| బేలా | 9491053507 |
| గుడిహత్నూర్ | 9491053509 |
| ఇచ్చోడ | 9491053508 |
| బజార్‌హత్నూర్ | 9491053506 |
| బోథ్ | 9491053510 |
| సిరికొండ | 9491053847 |
| నేరెడిగొండ | 9491053512 |

**ఉట్నూరు డివిజన్**
**ఆర్డీవో నెం. 94910 53633**

| | |
|---|---|
| ఉట్నూరు | 9491053534 |
| ఇంద్రవెల్లి | 9491053528 |
| నర్నూర్ | 9491053531 |
| గడిగూడ | 8008104608 |

# మంచిర్యాల జిల్లా

**జనాభా:** 807037
**విస్తీర్ణం:** 4016 చ.కి.మీ
**రెవెన్యూ డివిజన్లు:** 2
**మండలాలు:** 18
**మున్సిపాలిటీలు:** మంచిర్యాల, మందమర్రి, బెల్లంపల్లి
**భూకమతాల సంఖ్య:** 96904
**రెవెన్యూ గ్రామాలు:** 382
**గ్రామ పంచాయతీలు:** 210




**మంచిర్యాల డివిజన్**
**ఆర్డీవో నెం. 76808 70509**

| | |
|---|---|
| జైపూర్ | 9491053550 |
| భీమారం | 9492124010 |
| చెన్నూర్ | 9491053547 |
| లక్షెట్టిపేట్ | 9491053553 |
| మంచిర్యాల్ | 9491053554 |
| హాజీపూర్ | 9492122658 |
| నస్‌పూర్ | 9492121192 |
| మందమర్రి | 9491053556 |
| దండేపల్లి | 9491053548 |
| జన్నారం | 9491053549 |
| కోటపల్లి | 9491053552 |

**బెల్లంపల్లి డివిజన్**
**ఆర్డీవో నెం. 94921 21045**

| | |
|---|---|
| వేమనపల్లి | 9491053558 |
| కాసిపేట్(ఎఫ్‌పీసీ) | 9491053551 |
| బెల్లంపల్లి | 9491053546 |
| నెన్నెల్ | 9491053557 |
| బీమిని | 9491053539 |
| కన్నెపల్లి | 9492124076 |
| తాండూర్ | 9491053545 |

# కుంరంభీం ఆసిఫాబాద్ జిల్లా

**జనాభా:** 519337
**విస్తీర్ణం:** 4878 చ.కి.మీ
**రెవెన్యూ డివిజన్లు:**
ఆసిఫాబాద్, కాగజ్‌నగర్.
**మండలాలు:** 15
**భూకమతాల సంఖ్య:** 204562
**రెవెన్యూ గ్రామాలు:** 436
**గ్రామ పంచాయతీలు:** 176
**మున్సిపాలిటీ:** కాగజ్‌నగర్


జోడేఘాట్

**ఆసిఫాబాద్ డివిజన్**
**ఆర్డీవో నెం. 94910 53644**

| | |
|---|---|
| ఆసిఫాబాద్ | 9491053537 |
| రెబ్బెన | 9491053543 |
| వాంకిడి | 9491053536 |
| తిర్యాణి | 9491053533 |
| కెరామెరి | 9491053530 |
| జైనూర్ | 9491053529 |
| సిర్పూర్-యు | 9491053532 |
| లింగాపూర్ | 8897156115 |

**కాగజ్‌నగర్ డివిజన్**
**ఆర్డీవో నెం. 94910 53586**

| | |
|---|---|
| కాగజ్‌నగర్ | 9491053541 |
| సిర్పూర్-టి | 9491053544 |
| కౌటాల | 9491053542 |
| చింతలమానెపల్లి | 8374674599 |
| బెజ్జూర్ | 9491053538 |
| పెన్చికల్‌పేట్ | 8985454342 |
| దహెగావ్ | 9491053540 |

# నిర్మల్ జిల్లా

**జనాభా:** 709418
**విస్తీర్ణం:** 3845 చ.కి.మీ
**రెవెన్యూ డివిజన్లు:** 2
**మండలాలు:** 19
**మున్సిపాలిటీలు:** నిర్మల్, భైంసా
**భూకమతాల సంఖ్య:** 222361
**రెవెన్యూ గ్రామాలు:** 428
**గ్రామ పంచాయతీలు:** 240
**రెవెన్యూ డివిజన్లు:** నిర్మల్, భైంసా




**నిర్మల్ డివిజన్**
**ఆర్డీవో నెం. 94910 53622**

| | |
|---|---|
| సోన్ | 8331997081 |
| పెంబి | 9908135482 |
| దస్తురాబాద్ | 8331997085 |
| నిర్మల్ రూరల్ | 8331997082 |
| నర్సాపూర్ | 8331997083 |
| దిలావర్‌పూర్ | 9491053516 |
| కడెం | 9491053517 |
| ఖానాపూర్ | 9491053518 |
| కుంటాల | 9491053520 |
| లక్ష్మణ్‌చాంద | 9491053521 |
| మామడ | 9491053523 |
| నిర్మల్ అర్బన్ | 9491053525 |
| సారంగాపూర్ | 9491053526 |

**భైంసా డివిజన్**
**ఆర్డీవో నెం. 83319 97089**

| | |
|---|---|
| భైంసా | 9491053515 |
| బాసర్ | 8331997086 |
| కుబీర్ | 9491053519 |
| లోకేశ్వరం | 9491053522 |
| ముధోల్ | 9491053524 |
| తానూర్ | 9491053527 |

# ఖమ్మం జిల్లా

**జనాభా:** 14,01,639
**విస్తీర్ణం:** 4360 చ.కి.మీ
**రెవెన్యూ డివిజన్లు:** ఖమ్మం, కల్లూరు
**మండలాలు:** 21
**భూకమతాల సంఖ్య:** 2,67,662
**రెవెన్యూ గ్రామాలు:** 380
**గ్రామ పంచాయతీలు:** 484




**ఖమ్మం డివిజన్**
**ఆర్డీవో నెం. 98499 06081**

| | |
|---|---|
| బోనకల్ | 9701346954 |
| చింతకాని | 9701346955 |
| కామేపల్లి | 9701346973 |
| ఖమ్మం రూరల్ | 9849906080 |
| ఖమ్మం అర్బన్ | 9849906095 |
| మధిర | 9849906074 |
| ముదిగొండ | 9701346960 |
| నేలకొండపల్లి | 9701346961 |
| రఘునాధపాలెం | 9989344780 |
| కొణిజర్ల | 9701346957 |
| సింగరేణి | 9701346974 |
| తిరుమలాయపాలెం | 9701346964 |
| వైరా | 9849906086 |
| ఎర్రుపాలెం | 9701346966 |
| కూసుమంచి | 9701346958 |

**కల్లూరు డివిజన్**
**ఆర్డీవో నెం. 80083 42626**

| | |
|---|---|
| ఎన్కూరు | 9701346969 |
| కల్లూరు | 9701346956 |
| పెనుబల్లి | 9701346962 |
| సత్తుపల్లి | 9849906093 |
| తల్లాడ | 9701346963 |
| వేంసూరు | 9701346965 |

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

**జనాభా:** 10,69,261
**విస్తీర్ణం:** 7483 చ.కి.మీ
**రెవెన్యూ డివిజన్లు:** 2
**మండలాలు:** 23
**మున్సిపాలిటీలు:** 4
**భూకమతాల సంఖ్య:** 1,33,078
**రెవెన్యూ గ్రామాలు:** 509
**గ్రామ పంచాయతీలు:** 377




**కొత్తగూడెం డివిజన్**
**ఆర్డీవో నెం. 9849906082**

| | |
|---|---|
| ఆళ్లపల్లి | 7995571862 |
| అన్నపురెడ్డిపల్లి | 7995571860 |
| అశ్వరావుపేట | 9701346977 |
| చంద్రుగొండ | 9701346968 |
| చుంచుపల్లి | 9959550236 |
| దమ్మపేట | 9701346979 |
| గుండాల | 9701346971 |
| జూలూర్‌పాడ్ | 9701346972 |
| కొత్తగూడెం | 9849906083 |
| ఇల్లందు | 6304694569 |
| లక్ష్మీదేవిపల్లి | 7995571861 |
| పాల్వంచ | 9701346959 |
| సుజాతానగర్ | 8341095504 |
| టేకులపల్లి | 9701346975 |
| ముల్కలపల్లి | 9701346981 |

**భద్రాచలం డివిజన్**
**సబ్ కలెక్టర్ నెం. 9849906091**

| | |
|---|---|
| అశ్వాపురం | 9701346976 |
| భద్రాచలం | 9849665035 |
| బూర్గంపాడ్ | 9701346978 |
| చర్ల | 9701346984 |
| కరకగూడెం | 7995571865 |
| మణుగూరు | 6309632366 |
| పినపాక | 9849906700 |
| దుమ్ముగూడెం | 9701346986 |

# అసైన్‌మెంట్ భూములను కొనుగోలు చేయవచ్చా..?

ప్రభుత్వం భూమి లేని పేదవారికి వ్యవసాయం చేసుకోవడానికి ఇచ్చిన భూమిని అసైన్‌మెంట్ భూమి అంటాం. తెలంగాణలో లావుని రూల్స్‌తో పాటు మరో రెండు ఎగ్జిక్యూటీవ్ ఆర్డర్స్ ప్రకారం పేదలకు అసైన్‌మెంట్ చేయడం జరుగుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి సుమారు 60 లక్షల ఎకరాల భూమిని అసైన్‌మెంట్ చేశారు. ఇందులో ప్రభుత్వ, సీలింగ్, భూదాన్ భూములు ఉన్నాయి.

## 1956 కు ముందు భూములైతే..

- 1975లో అసైన్‌మెంట్ భూములకు సంబంధించి అసైన్‌మెంట్ భూముల బదలాయింపు నిషేధ చట్టం వచ్చింది.
- పేదలకు ఇచ్చిన భూములను తరతరాలుగా వారసత్వంగా అనుభవించాలి.
- అమ్ముకోవడం, దానం చేయడం, లీజుకు ఇవ్వడం, వీలునామా రాయడం వంటివి చేయవద్దు.
- 1956కు ముందు ఇచ్చిన అసైన్‌మెంట్ భూములను కొనుగోలు చేయడానికి అవకాశం ఉంటుంది.
- ఈ భూములను నిషేధిత జాబితాలో చేర్చవద్దని హైకోర్టు చెప్పింది.
- 1956 కంటే ముందు అసైన్‌మెంట్ అయిన భూములు నిషేధిత జాబితాలో లేకపోయినట్లయితే కొనుగోలు చేయవచ్చు.
- ఒకవేళ నిషేధ జాబితాలో ఉన్నట్లయితే ముందు జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించి నిషేధిత జాబితాలో నుంచి తొలగించిన తర్వాతే ఈ భూములను కొనుగోలు చేయాలి.

## 1977కు ముందు భూములైతే..

- 1977 కంటే ముందు అసైన్‌మెంట్ చట్టం రావడానికి ముందు ఎవరైనా భూమి లేని పేద వారు డబ్బులు చెల్లించి కొనుగోలు చేస్తే పట్టా భూములుగా మార్చుకోవచ్చు.
- ఈ భూములను వారి వద్ద నుంచి కొనుగోలు చేసుకోవచ్చు. కానీ, ఈ భూములు కూడా నిషేధిత జాబితాలో ఉన్నాయా లేదా చూసుకోవాలి.
- ఒకవేళ నిషేధిత జాబితాలో ఉన్నట్లయితే కలెక్టర్‌ను ఆశ్రయించి నిషేధిత జాబితా నుంచి తొలగించుకున్న తర్వాతే కొనుగోలు చేయాలి.
- 1977 నుంచి 2017 వరకు అసైన్‌మెంట్ భూములను భూమిలేని పేద వారు కొనుగోలు చేస్తే ఆ భూమి నుంచి వారిని తొలగించరు కానీ మళ్లీ వారికి కూడా అసైన్‌మెంట్ పట్టానే ఇవ్వడం జరుగుతుంది.
- తెలంగాణలో 2007లోపు ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇంటి స్థలాలను కొనుగోలు చేసే అవకాశం ఉంది.

# రెవెన్యూ పదాలు అర్థాలు

- **బీడు భూమి** = సాగు భూమిని నిరుపయోగంగా వదలి పెట్టినది.
- **బి మెమో:** ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని సాగుచేసుకుంటున్న వ్యక్తికి శిస్తు చెల్లించమని ఆదేశిస్తూ ఇచ్చే నోటీసులు.
- **ఫసిలీ జాస్తి** = పల్లం భూమిలో ఆరు నెలలకు మించి నీరు తీసుకుని పండించే చెరకు, అరటి, పసుపు/ తమలపాకుల పంటకు విధించే అధిక ఛార్జి.
- **తీర్వాయిజాస్తి** = మెర్క భూములలో సర్కారు జలాధారం నుండి నీటిని పెట్టుకున్నందుకు విధించే నీటిఛార్జీ
- **శివాయ జమసాగు** = పట్టా పొందని ఆక్రమణ భూమి సాగు చేయుట.
- **బంజరు** = బీడు భూమి
- **రెమిషన్** = అతివృష్టి, అనావృష్టి వల్ల పంట నష్టానికి గురైతే ప్రభుత్వం ఇచ్చే పన్ను మినహాయింపు.
- **హాలు సాలు** = కరెంటు ఫసలీ
- **సాలుగుజస్తా** = గడచిన ఫసలీ
- **ఖరీఫ్ లేదా పునాస** = జూలై - సెప్టెంబర్‌ల మధ్య విత్తే పంటలు
- **రబీ** = అక్టోబర్ - డిసెంబర్ మధ్య విత్తే పంటలు
- **సార్వా** = మొదటి దఫా పండించే వరి
- **దాళ్వా (తాబీ)**= రెండో దఫా పండించే వరి
- **జమాబందీ** = గ్రామ లెక్కల తనిఖీ
- **గయాళు** = పట్టా ఇవ్వదగిన భూమి
- **పోరంబోకు** = ప్రజోపయోగం నిమిత్తం ప్రభుత్వం ప్రత్యేకించిన భూమి
- **బందోబస్తు** = వ్యవసాయ భూముల సర్వే వర్గీకరణ
- **అచ్చు కట్టు** = మెరక భూమిలో గట్లు వేసి నీరు నిల్వ చేసి వరిసాగు చేయుట.
- **పుంజ లేదా ఖుష్కి** = మెరక భూమి
- **సెస్సులు** = భూమి శిస్తుపై అదనంగా వసూలుచేసే ప్రత్యేక రుసుం (విద్యా సెస్సు, పంచాయితీ సెస్సు)
- **పౌతీ లెక్క** = పట్టాదారులు ఎవరైనా చనిపోయిన యెడల హక్కుదారునిగా వారసుని పేరు గ్రామ లెక్కలలో చేర్చునకు గ్రామ రెవెన్యూ అధికారి పంపే లెక్క
- **కిస్తీ** = భూమి శిస్తు చెల్లింపునకు ప్రభుత్వం నిర్ణయించే వాయిదాలు..
- **శిస్తు కట్టిన గయాళు** = పట్టా ఇచ్చుటకు ఉద్దేశింపబడి శిస్తు నిర్ణయించిన ఖాళీ భూమి.

www.udyogakranthi.com వెబ్‌సైట్‌లో తెలంగాణ రెవెన్యూ మాసపత్రిక, ఉద్యోగ క్రాంతి ఇ-మ్యాగజైన్‌లు చదవగలరు.

# తెలంగాణ రెవెన్యూ

## మాసపత్రిక






రెవెన్యూ ఉద్యోగులకే కాకుండా రైతులకు, సాధారణ ప్రజలకు, పాఠకులకు రెవెన్యూ శాఖకు సంబంధించి పూర్తి అవగాహన కల్పించే బాధ్యతను తెలంగాణ రెవెన్యూ మాసపత్రిక తీసుకుంది. అందుకే రెవెన్యూ శాఖ చరిత్ర, కాలానుగుణంగా వచ్చిన మార్పులు, రెవెన్యూ పరిభాష, రెవెన్యూ సేవలు పొందే విధానం, వివిధ స్థాయిల్లోని రెవెన్యూ ఉద్యోగుల అధికారాలు, విధులు, రెవెన్యూ శాఖకు సంబంధించిన వివిధ కేసుల్లో కోర్టులు ఏం చెప్పాయి అనే విషయాలు ప్రతీ నెల ఆర్టికల్స్ రూపంలో పత్రిక అందిస్తోంది. విశ్రాంత రెవెన్యూ ఉద్యోగులు, రెవెన్యూ శాఖ నిపుణులు, న్యాయ నిపుణులు ఈ సమాచారాన్ని అందిస్తున్నారు.

- వి.లచ్చిరెడ్డి, ఎడిటర్
డిప్యూటీ కలెక్టర్

# 2020

## మార్చి

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 15 | 16 | 17 | 18 | 19 | 20 | 21 |
| 22 | 23 | 24 | 25 | 26 | 27 | 28 |
| 29 | 30 | 31 | | | | |

## ఏప్రిల్

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| | | | 1 | 2 | 3 | 4 |
| 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 |
| 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 |
| 26 | 27 | 28 | 29 | 30 | | |

### సెలవు దినాలు

09. హోలి

23. షబ్-ఏ-మేరాజ్

25.ఉగాది




### పహాణి

ఫసలీ కాలంలో గ్రామంలోని మొత్తం సర్వేనంబర్లలో సాగుబడి చేయబడిన పైర్ల వివరాలు, సాగుబడి చేసిన వ్యక్తుల వివరాలు అనుభవ స్వభావం, సాగుబడి ఆధారమైన జలాధారాల పేర్లు, వాటి కింద పారుదలైన విస్తీర్ణం, నెల వారి సాగుబడి మరియు కోత జరిగిన వివరాలు, దిగుబడి అంచనాలు మొదలైన వివరాలు పహాణిలో ఉంటాయి. ఈ లెక్క అత్యంత కీలకమైనది. దీని ఆధారంగానే యాజమాన్య హక్కులు నిర్ధారించుటకు దోహదపడుతుంది.

### సేత్వార్

శాశ్వత భూమి రికార్డుల్లో సేత్వార్, టిప్పన్, గ్రామ నక్ష ముఖ్యమైనవి. ఒక్కొక్క గ్రామానికి సర్వే సెటిల్‌మెంట్ పూర్తిచేసి వీటిని తయారుచేశారు. అన్ని గ్రామ లెక్కలకు మూలస్తంభం వంటిది. గ్రామం యొక్క గుడికట్ట అంటే మొత్తం విస్తీర్ణం తెలియజేస్తుంది. ఈ రిజిస్టర్‌లో ఒక రెవెన్యూ గ్రామానికి సంబంధించిన అన్ని రకాల భూముల యొక్క సర్వే నంబర్లు, వాటి వర్గీకరణ, శిస్తు వివరాలు, పంటల వివరాలు, వాటి దిగుబడి, నీటి పారుదల తదితర వివరాలతో సహా పొందుపరచబడి ఉంటాయి.

### సర్వే రికార్డులు




సర్వే రికార్డులు అంటే భూమి సర్వే చేసిన తర్వాత తయారు చేసిన 1.గ్రామపటం, 2.టిప్పన్ అనగా గ్రామ ఏ రిజిస్టరు నందు గల ప్రతి సర్వే నంబరుకు సంబంధించిన పటముల రికార్డు.

ఇందులో సర్వే నంబరు, సబ్ డివిజన్ నంబర్ల కొలతలుంటాయి. గ్రామపటం, టిప్పన్ సహాయంతో గ్రామంలోని భూములను గుర్తించవచ్చు, సర్వే నంబరు వారీ భూమి విస్తీర్ణం తెలుసుకోవచ్చు. గ్రామపటంలో ప్రభుత్వ జలాధారాలు, గుడులు, అడవులు, రోడ్లు, రైల్వే మార్గాలు, బండ్లబాటలు మొదలైనవి చూపించబడతాయి.

### సెలవు దినాలు


2. శ్రీరామ నవమి
5. బాబు జగ్జీవన్‌రాం జయంతి
6. మహావీర్ జయంతి
9. షబ్-ఏ-బరాత్
10. గుడ్ ఫ్రైడే
14. అంబేడ్కర్ జయంతి
26. బసవ జయంతి

www.udyogakranthi.com వెబ్‌సైట్‌లో అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. ఇంతకాలం ప్రింట్ ఎడిషన్ ద్వారా పాఠకులకు చేరిన తెలంగాణ రెవెన్యూ మాసపత్రిక ఆన్‌లైన్ ఎడిషన్ కూడా ఈ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుంది.

మీ యొక్క సందేహాలు సమాధానాలకు వాట్సాప్ నెం. 80961 77877
e-mail: theeditortelanganarevenue@gmail.com
ద్వారా పంపగలరు

# వరంగల్(రూరల్) జిల్లా

జనాభా: 716457
విస్తీర్ణం: 2175 చ.కి.మీ
రెవెన్యూ డివిజన్లు: 3
మండలాలు: 16
భూకమతాల సంఖ్య: 188890
రెవెన్యూ గ్రామాలు: 225
గ్రామ పంచాయతీలు: 269


పాకాల సరస్సు

| వరంగల్ రూరల్ డివిజన్ | |
|---|---|
| ఆర్డీవో నెం. 9701999650 | |
| సంగెం | 7680906645 |
| గీసుకొండ | 7680906639 |
| వర్ధన్నపేట | 7680906647 |
| పర్వతగిరి | 7680906643 |
| రాయపర్తి | 7680906643 |

| పరకాల డివిజన్ | |
|---|---|
| ఆర్డీవో నెం. 98660 02517 | |
| పరకాల | 7680906622 |
| ఆత్మకూరు | 7680906637 |
| దామెర | 7995088379 |
| శాయంపేట | 7680906624 |
| నడికుడి | 9989293389 |

| నర్సంపేట డివిజన్ | |
|---|---|
| ఆర్డీవో నెం.7680906654 | |
| నల్లబెల్లి | 7680906603 |
| నెక్కొండ | 7680906603 |
| చెన్నరావుపేట | 7680906598 |
| నర్సంపేట | 7680906604 |
| ఖానాపూర్ | 7680906601 |
| దుగ్గొండ | 768090599 |

# వరంగల్(అర్బన్) జిల్లా

జనాభా: 11,35,707
విస్తీర్ణం: 1305 చ.కి.మీ
రెవెన్యూ డివిజన్లు: 1
మండలాలు: 11
భూకమతాల సంఖ్య: 88731
రెవెన్యూ గ్రామాలు: 128
గ్రామ పంచాయతీలు: 105


వెయ్యి స్తంభాల గుడి

| వరంగల్ డివిజన్ | |
|---|---|
| ఆర్డీవో నెం. 7680906650 | |
| హన్మకొండ | 7680906641 |
| కాజీపేట | 9000115361 |
| వరంగల్ | 7680906646 |
| ఖిలా వరంగల్ | 7995572942 |
| ధర్మసాగర్ | 7680906638 |
| హసన్‌పర్తి | 7680906642 |
| వేలేరు | 9849478701 |
| ఐనవోలు | 7995572939 |
| ఎల్కతుర్తి | 9652402626 |
| భీమదేవరపల్లి | 7995572935 |
| కమలాపూర్ | 9493037041 |


కాకతీయ కళాతోరణం

# మహబూబాబాద్ జిల్లా

జనాభా: 774549
విస్తీర్ణం: 2877 చ.కి.మీ
రెవెన్యూ డివిజన్లు:
మహబూబాబాద్, తొర్రూరు
మండలాలు: 16
భూకమతాల సంఖ్య: 139617
రెవెన్యూ గ్రామాలు: 285
గ్రామ పంచాయతీలు: 461


డోర్నకల్ చర్చి

| మహబూబాబాద్ డివిజన్ | |
|---|---|
| ఆర్డీవో నెం. 79950 74775 | |
| డోర్నకల్ | 7995074781 |
| కేసముద్రం | 7995074780 |
| కురవి | 7995074779 |
| మహబూబాబాద్ | 7995074778 |
| గూడూర్ | 7995074782 |
| బయ్యారం | 7995074785 |
| గార్ల | 7995074787 |
| కొత్తగూడ | 7995074783 |
| గంగారం | 7995074784 |

| తొర్రూర్ డివిజన్ | |
|---|---|
| ఆర్డీవో నెం. 79950 74789 | |
| తొర్రూరు | 7995074793 |
| మరిపెడ | 7995074795 |
| నర్సింహులుపేట | 7995074796 |
| నెల్లికుదూరు | 7995074794 |
| చిన్నగూడూరు | 7995074791 |
| దంతాలపల్లి | 7995074792 |
| పెద్దవంగర | 7995074797 |

# ములుగు జిల్లా

జనాభా: 2.94 లక్షలు
విస్తీర్ణం: 3,881 చ.కి.మీ
రెవెన్యూ డివిజన్లు:
ములుగు
మండలాలు: 09
మున్సిపాలిటీలు: 00
రెవెన్యూ గ్రామాలు: 335
గ్రామ పంచాయతీలు: 174



మేడారం సమ్మక్క సారక్కలమ్మ గుడి

| ములుగు డివిజన్ | |
|---|---|
| ఆర్డీవో నెం. 7680906652 | |
| ములుగు | 7680906621 |
| వెంకటాపూర్ | 7680906626 |
| గోవిందరావుపేట్ | 7680906618 |
| ఎస్.ఎస్.తాడ్వాయి | 7680906625 |
| ఏటూరునాగారం | 7680906616 |
| కన్నాయిగూడెం | 8500141287 |
| మంగపేట్ | 7680906619 |
| వెంకటాపురం | 9701346989 |
| వాజేడు | 9701346990 |


లక్నవరం బ్రిడ్జి

# జయశంకర్ భూపాలపల్లి జిల్లా

జనాభా: 416763
విస్తీర్ణం: 2,293 చ.కి.మీ.
రెవెన్యూ డివిజన్లు:
భూపాలపల్లి
మండలాలు: 10
రెవెన్యూ గ్రామాలు: 223
గ్రామ పంచాయతీలు: 241



పాండవుల గుట్ట

| భూపాలపల్లి డివిజన్ | |
|---|---|
| ఆర్డీవో నెం. 7995088369 | |
| భూపాలపల్లి | 7995059931 |
| ఘన్‌పూర్(ములుగు) | 7989566300 |
| రేగొండ | 7680906623 |
| మొగుళ్లపల్లి | 7680906620 |
| టేకుమట్ల | 8008061267 |
| చిట్యాల | 7680906615 |
| మహాముత్తారం | 9490167255 |
| కాటారం | 9849433030 |
| మహాదేవ్‌పూర్ | 9492645062 |
| పలిమెల | 9553156303 |


థర్మల్ పవర్ స్టేషన్, చెల్పూర్

# జనగాం జిల్లా

జనాభా: 566376
విస్తీర్ణం: 2155 చ.కి.మీ
రెవెన్యూ డివిజన్లు: 2
మండలాలు: 13
మున్సిపాలిటీలు: 1
భూకమతాల సంఖ్య: 148182
రెవెన్యూ గ్రామాలు: 193
గ్రామ పంచాయతీలు: 210
రెవెన్యూ డివిజన్లు: జనగాం, స్టేషన్ ఘన్‌పూర్


జాఫర్‌ఘడ్ ఖిల్లా

| జనగాం డివిజన్ | |
|---|---|
| ఆర్డీవో నెం. 79950 87590 | |
| జనగాం | 7995087563 |
| లింగాల ఘన్‌పూర్ | 7995087564 |
| బచ్చన్నపేట | 7995087560 |
| దేవరుప్పల | 9121139636 |
| నర్మెట | 9121139632 |
| తరిగొప్పుల | 9121139631 |
| రఘునాథపల్లి | 7995087566 |
| గుండాల | 7995087562 |

| స్టేషన్ ఘన్‌పూర్ డివిజన్ | |
|---|---|
| ఆర్డీవో నెం. 79950 87589 | |
| స్టేషన్ ఘన్‌పూర్ | 7995087569 |
| చిల్పూర్ | 7995087568 |
| జాఫర్‌ఘడ్ | 7995087572 |
| పాలకుర్తి | 7995087571 |
| కొడకండ్ల | 7995087570 |

## సరిహద్దు తగాదాలు

ఇప్పటికీ రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలలో సరిహద్దు తగాదాలు, సర్వే సమస్యలు ముఖ్యమైనవి. పట్టాదారు మరణిస్తే వారసుల మధ్య భాగాల పంపకాలు, అమ్మకాలు, కొనుగోళ్లు, ప్రభుత్వ భూముల అసైన్‌మెంట్లు, దానాలు, ప్రజాప్రయోజనాల కోసం ప్రభుత్వ భూముల సేకరణ మొదలైన వాటి వల్ల భూ కమతాల హద్దులు మారుతూ ఉంటాయి.

**భూమి సర్వేలు ఎన్ని రకాలు ?**

భూమి సర్వేలు రెండు రకాలు. ఒకటి భూమి నైసర్గిక చిత్రాన్ని, సహజ వనరులను, రోడ్డు రైలు మార్గాలు మొదలైన వాటిని సంపూర్ణంగా రూపొందించేది టోపోగ్రాఫికల్ సర్వే. దీనిని సర్వే ఆఫ్ ఇండియా సంస్థ నిర్వహిస్తుంది. రెండోది కాడస్ట్రల్ సర్వే. అంటే ప్రతి వ్యక్తికి సంబంధించిన భూకమతం సరిహద్దులను, విస్తీర్ణాన్ని, యాజమాన్యాన్ని నిర్ధారించడం. సర్వేకు సంబంధించి సేత్వార్, గ్రామపటం, టిప్పన్ మొదలైన రికార్డులు ఉంటాయి.

**భూమి సర్వే చేయించుకోవాలంటే ఎలా?**

ఏదైనా వ్యవసాయ భూమిని సర్వే చేయించుకోవాలంటే ప్రతి సర్వే నెంబరుకు రూ. 250 చొప్పున చలాన్ కట్టి తహశీల్దార్‌కు దరఖాస్తు చేసుకోవాలి. తహశీల్దార్ ఆదేశాల ప్రకారం మండల సర్వేయర్ భూమి సర్వే చేస్తాడు. అసైన్‌మెంట్ భూమి మొదటిసారిగా సర్వే చేయించడానికి ఎలాంటి రుసుము కట్టాల్సిన అవసరం లేదు.

**భూమి సర్వే సరిహద్దు సమస్యలు ఉంటే ఎవరిని సంప్రదించాలి?**

సర్వే సరిహద్దు సమస్యలకు సంబంధించి ప్రతి సర్వే నంబరుకు రూ. 250 చొప్పున చలాన్ కట్టి తహశీల్దార్‌కు దరఖాస్తు చేసుకోవాలి. తహశీల్దార్ ఉత్తర్వుల మేరకు మండల సర్వేయరు భూమిని సర్వే చేస్తారు.

**సర్వేపై అభ్యంతరాలు ఉంటే ఏం చేయాలి ?**

మండల సర్వేయరు చేసిన కొలతలు సరిగ్గా లేవని భావిస్తే రూ.500 చలాన్ చెల్లించి రెవెన్యూ డివిజనల్ అధికారి ద్వారా డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే (డిప్యూటి ఐ.ఓ.ఎస్)కు అప్పీల్ చేసుకోవచ్చు. ఈ సర్వేతో కూడా దరఖాస్తుదారు సంతృప్తి చెందకపోతే రూ.750 చలాన్ చెల్లించి సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ ద్వారా ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేకు అప్పీల్ చేసుకోవచ్చు. ఈ సర్వేతో కూడా దరఖాస్తుదారు సంతృప్తి చెందకపోతే రూ.1000 చలాన్ చెల్లించి సర్వే రీజనల్ డైరెక్టర్ ద్వారా అసిస్టెంట్ డైరెక్టర్‌కు సర్వే చేయించడానికి దరఖాస్తు చేసుకోవాలి.

## సీలింగ్ భూములు

భూ సంస్కరణలో భాగంగా భూకమతాల మీద పరిమితి విధించి భూస్వాముల దగ్గర అదనంగా ఉన్న భూమిని సేకరించి, భూమి లేని నిరుపేదలకు మిగులు భూమిని పంపిణీ చేయాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం 'భూ సంస్కరణల(వ్యవసాయ కమతాల పరిమితి) చట్టం - 1973 తీసుకువచ్చింది. ఈ చట్ట ప్రకారం ఐదుగురు సభ్యుల కుటుంబాన్ని ప్రామాణికంగా తీసుకొని, అటువంటి కుటుంబం కలిగి ఉండదగిన భూమి 10 నుంచి 27 ఎకరాల మాగాణి, 35 నుంచి 54 ఎకరాల మెట్ట అని నిర్ధారించారు. అంతకన్న ఎక్కువ భూమి కలిగి ఉన్నట్లయితే ఎక్కువ ఉన్న భూమి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని భూమి లేని నిరుపేదలకు పంచే వీలుంది.

**సీలింగ్ భూములు అంటే ఏమిటి?**

ఒక కుటుంబం భూ సంస్కరణల (వ్యవసాయ కమతాల పరిమితి) చట్టం, 1973లో నిర్ధారించిన పరిమితి కంటే ఎక్కువగా ఉన్న భూమిని సీలింగ్ భూమి లేదా సీలింగ్ మిగులు భూమి అంటారు.

**ఒక కుటుంబం ఎంత భూమి కలిగి ఉండవచ్చు?**

ఒక కుటుంబం భూమి స్వభావాన్ని అనుసరించి 10 నుంచి 27 ఎకరాల మాగాణి, 35 నుంచి 54 ఎకరాల మెట్ట భూమి కలిగి ఉండవచ్చు.

**ఒక కుటుంబానికి సీలింగ్ పరిధికి మించి భూమి ఉంటే?**

సీలింగ్ పరిధికి మించి ఉన్న భూమిని ప్రభుత్వానికి స్వాధీనం చేయాలి. అలా చేయనట్లయితే ప్రభుత్వమే స్వాధీనం చేసుకుంటుంది.

**సీలింగ్ భూములు/ సీలింగ్ మిగులు భూములు ఎవరికి చెందుతాయి?**

సీలింగ్ భూములు లేదా సీలింగ్ మిగులు భూములు ప్రభుత్వానికి చెందుతాయి. ఈ భూములను ప్రభుత్వం భూమి లేని నిరుపేదలకు పంచి ఇస్తుంది.

**సీలింగ్ భూములకు పట్టాలిచ్చి భూమి స్వాధీనపరచకపోతే?**

సీలింగ్ భూములను మంజూరు చేస్తూ జారీ చేసిన పట్టా నకలు జత చేస్తూ తహశీల్దార్‌కు దరఖాస్తు చేసుకోవాలి. తహశీల్దార్ మండల సర్వేయరు ద్వారా సర్వే చేయించి భూమిని స్వాధీనపరుస్తారు. ఒకవేళ ఆ భూమి ఎవరి అధీనంలోనైనా ఉన్నట్లయితే వారిని తొలగిస్తారు.

**సీలింగ్ భూములకు పట్టా పొందాలంటే ఫీజు చెల్లించాలా?**

సీలింగ్ భూమి పొందిన వ్యక్తి నిర్దేశంచిన రుసుమును 15 సంవత్సరాలలోగా ప్రభుత్వానికి వాయిదా పద్ధతిలో చెల్లించవలసి ఉంటుంది. ఈ రుసుం భూమి శిస్తుకు 50 రెట్లు ఎక్కువ ఉంటుంది. ఈ రుసుము ఒక హెక్టార్ మాగాణి/పల్లం/తరి భూమికి రూ.1250, మెట్ట/ఖుష్కి భూమికి రు. 350కి మించి ఉండకూడదు.

**నేటికి కూడా సీలింగ్ పరిధి దాటి ఉన్న భూములను ప్రభుత్వానికి స్వాధీనం చేయాలా?**

అవును. నేటికి కూడా సీలింగ్ పరిధికి మించి ఉన్న భూములను చట్ట ప్రకారం ప్రభుత్వానికి స్వాధీనం చేయాల్సిందే.

www.udyogakranthi.com వెబ్‌సైట్‌లో తెలంగాణ రెవెన్యూ మాసపత్రిక, ఉద్యోగ క్రాంతి ఇ-మ్యాగజైన్‌లు చదవగలరు.

# తెలంగాణ రెవెన్యూ

మాసపత్రిక





రెవెన్యూ వ్యవస్థ చట్టాలకు సంబంధించి రెవెన్యూ ఉద్యోగులకు, రైతులకు ఉండే అనేక అనుమానాలను నివృత్తి చేసేందుకు ఉపయోగపడుతుంది తెలంగాణ రెవెన్యూ మాసపత్రిక. ప్రతినెల రెవెన్యూ సేవలు, వివిధ రకాల భూములు, చట్టాలపై సందేహాలను నివృత్తి చేయడం జరుగుతోంది. ముఖ్యంగా రెవెన్యూ సేవలు పొందడంలో సాధారణ ప్రజలు, రైతులకు అవగాహన లేకపోవడం కారణంగా వారు అనేక ఇబ్బందులు పడుతుంటారు. రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుంది. అందుకే, రెవెన్యూ సేవలు పొందే విధానం పట్ల అవగాహన కల్పించేలా తెలంగాణ రెవెన్యూ మాసపత్రికలో ప్రతి నెల వివిధ ఆర్టికల్స్‌ను అందిస్తున్నాం.

- వి.లచ్చిరెడ్డి, ఎడిటర్
డిప్యూటీ కలెక్టర్

## మే 2020 జూన్

### మే

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| 31 | | | | | 1 | 2 |
| 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 |
| 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 |
| 24 | 25 | 26 | 27 | 28 | 29 | 30 |

### జూన్

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| | 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 |
| 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 |
| 21 | 22 | 23 | 24 | 25 | 26 | 27 |
| 28 | 29 | 30 | | | | |

### సెలవు దినాలు

7. బుద్ధపూర్ణమి
14. షహాదత్ హజ్రత్ అలీ
21. షబ్-ఏ-ఖదర్
22. జుమతుల్ విదా
25. ఈదుల్ ఫితర్ (రంజాన్)
26. రంజాన్ మరుసటి రోజు


### గ్రామకంఠం

ప్రతి గ్రామంలో ప్రజలు నివాసం ఉండటానికి గ్రామ కంఠం పేరుతో కొంత ప్రభుత్వ భూమి ఉంటుంది. దీనిలో ఇళ్లు కట్టుకొని నివాసముండవచ్చు. ఈ స్థలాన్ని ప్రజల అవసరాలకు అనగా పేద వారికి ఇళ్ల స్థలాలకు కేటాయించడం జరుగుతుంది. బోర్డు స్టాండింగ్ ఆర్డర్స్ 21 నిబంధన అనుసరించి పట్టాలు ఇస్తారు. ఈ విధంగా ఇంటి స్థలానికి పట్టా పొందిన వ్యక్తికి ఇంటి మీద మాత్రమే హక్కు ఉంటుంది. కానీ ఇంటి స్థలం మీద ఏ విధమైన హక్కు ఉండదు.

### ఎల్.టి.ఆర్ చట్టం

షెడ్యూల్డ్ ప్రాంతాలలో గిరిజనుల భూములు మరియు ఇతర స్థిరాస్తులు గిరిజనేతరుల చేతికి వెళ్లకుండా రక్షణ కల్పించడం కోసం చేసిన చట్టమే ఆంధ్రప్రదేశ్ గిరిజన భూముల బదలాయింపు నిషేధ చట్టం -1959. ఈ చట్టాన్నే ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ రెగ్యులేషన్(ఎల్‌టీఆర్) అని కూడా అంటారు.

### మ్యుటేషన్


CERTIFICATE FOR MUTATION

SCHEDULE

పట్టా భూములపై వారసత్వం వల్ల కానీ, భాగ పంపకాల వల్ల కానీ, వీలునామా ద్వారా కానీ, దాన పట్టా, కోర్టు డిక్రీ ద్వారా కానీ ప్రభుత్వ భూమిని భూమి లేని పేదలకు అసైన్‌మెంట్ చేయటం వలన కానీ, యాజమాన్యపు హక్కులలో మార్పు జరిగినప్పుడు భూమి రికార్డులలో మార్పు చేయవలసి ఉంటుంది. ఆ మార్పులు చేసే ప్రక్రియనే మ్యుటేషన్ అంటారు. ఈ భూమి రికార్డులలో ఈ మార్పులు అన్నింటినీ ఆర్వోఆర్ చట్టం కిందనే చేయబడతాయి.

### సెలవు దినాలు

23. రథయాత్ర



www.udyogakranthi.com వెబ్‌సైట్‌లో అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. ఇంతకాలం ప్రింట్ ఎడిషన్ ద్వారా పాఠకులకు చేరిన తెలంగాణ రెవెన్యూ మాసపత్రిక ఆన్‌లైన్ ఎడిషన్ కూడా ఈ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుంది.

మీ యొక్క సందేహాలు సమాధానాలకు వాట్సాప్ నెం. 80961 77877
e-mail: theeditortelanganarevenue@gmail.com
ద్వారా పంపగలరు

# కరీంనగర్ జిల్లా

**జనాభా:** 10,05,711
**విస్తీర్ణం:** 2127.83 చ.కి.మీ
**రెవెన్యూ డివిజన్లు:** కరీంనగర్, హుజూరాబాద్
**మండలాలు:** 16
**మున్సిపాలిటీలు:** కరీంనగర్ కార్పొరేషన్, జమ్మికుంట, హుజూరాబాద్, చొప్పదండి, కొత్తపల్లి
**రెవెన్యూ గ్రామాలు:** 210
**గ్రామ పంచాయతీలు:** 276

మిడ్‌మానేరు డ్యాం


**కరీంనగర్ డివిజన్**
**ఆర్డీవో నెం. 98499 04357**

| | |
|---|---|
| కరీంనగర్ | 9849589116 |
| కొత్తపల్లి | 9441356390 |
| కరీంనగర్(రూ) | 9885210201 |
| రామడుగు | 9652402432 |
| చొప్పదండి | 9652402459 |
| గంగాధర | 9490163821 |
| మానకొండూర్ | 9490163819 |
| గన్నేరువరం | 9642361998 |
| తిమ్మాపూర్ | 9652402499 |
| చిగురుమామిడి | 9652402499 |

**హుజూరాబాద్**
**ఆర్డీవో నెం. 96524 00733**

| | |
|---|---|
| జమ్మికుంట | 9652402553 |
| ఇల్లంతకుంట | 8886930898 |
| వీణవంక | 9110535104 |
| శంకరపట్నం | 9440468562 |
| వి-సైదాపూర్ | 9652402660 |
| హుజూరాబాద్ | 9491562204 |

# జగిత్యాల జిల్లా

**జనాభా:** 9,85,417
**విస్తీర్ణం:** 2419 చ.కి.మీ
**రెవెన్యూ డివిజన్లు:** జగిత్యాల, మెట్‌పల్లి, కోరుట్ల
**మండలాలు:** 18
**భూకమతాల సంఖ్య:** 174277
**రెవెన్యూ గ్రామాలు:** 287
**గ్రామ పంచాయతీలు:** 380
**మున్సిపాలిటీ:** జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, ధర్మపురి, రాయికల్

కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం


**జగిత్యాల డివిజన్**
**ఆర్డీవో నెం. 7995084611**

| | |
|---|---|
| జగిత్యాల అర్బన్ | 7995084675 |
| జగిత్యాల రూరల్ | 7995084616 |
| బీర్‌పూర్ | 7995084625 |
| బుగ్గారం | 9493337676 |
| ధర్మపురి | 7995084623 |
| గొల్లపల్లి | 7995084621 |
| కొడిమ్యాల | 7995084618 |
| మల్యాల | 7702493343 |
| పెగడపల్లి | 7995084619 |
| రాయికల్ | 9704945613 |
| సారంగపూర్ | 7995084624 |
| వెల్గటూర్ | 9490166260 |

**మెట్‌పల్లి డివిజన్**
**ఆర్డీవో నెం.7032703444**

| | |
|---|---|
| ఇబ్రహీంపట్నం | 7995084632 |
| మల్లాపూర్ | 9494994449 |
| మెట్‌పల్లి | 8639596579 |

**కోరుట్ల డివిజన్**

| | |
|---|---|
| కోరుట్ల | 7995084627 |
| మేడిపల్లి | 8499055999 |
| కథలాపూర్ | 7995084629 |

# నిజామాబాద్ జిల్లా

**జనాభా:** 15,71,0220
**విస్తీర్ణం:** 4,288 చ.కి.మీ.
**రెవెన్యూ డివిజన్లు:** నిజామాబాద్, ఆర్మూర్, బోధన్
**మండలాలు:** 27
**రెవెన్యూ గ్రామాలు:** 452
**గ్రామ పంచాయతీలు:** 530


శ్రీరాంసాగర్ ప్రాజెక్టు

**నిజామాబాద్ డివిజన్**
**ఆర్డీవో నెం. 9491036911**

| | |
|---|---|
| నిజామాబాద్(సౌత్) | 9691036900 |
| నిజామాబాద్(నార్త్) | 9490470514 |
| నిజామాబాద్(రూరల్) | 9491036897 |
| ముగ్పాల్ | 9010880777 |
| డిచ్‌పల్లి | 9491036898 |
| ధర్‌పల్లి | 9491036901 |
| సిరికొండ | 9491036902 |
| ఇందల్‌వాయి | 9490407904 |
| మక్లూర్ | 9491036910 |
| నవీపేట్ | 9491036914 |

**ఆర్మూర్ డివిజన్**
**ఆర్డీవో నెం. 9491036110**

| | |
|---|---|
| ఆర్మూర్ | 9491036909 |
| బాల్కొండ | 9491036908 |
| నందిపేట్ | 9491036913 |
| వేల్పూర్ | 9491036905 |
| భీంగల్ | 9491036904 |
| ఖమ్మర్‌పల్లి | 9491036906 |
| మోర్తాడ్ | 9491036907 |
| జక్రాన్‌పల్లి | 9491036903 |
| యెర్‌గట్ల | 8331853219 |
| ముప్కల్ | 9491034693 |
| మెండోర | 7382609772 |

**బోధన్ డివిజన్**
**ఆర్డీవో నెం. 9491036893**

| | |
|---|---|
| బోధన్ | 9491036917 |
| రెంజల్ | 9491036915 |
| యెడ్‌పల్లి | 9491036916 |
| వర్ని | 9491036919 |
| కోటగిరి | 9491036918 |
| రుద్రూర్ | 7382609767 |

# పెద్దపల్లి జిల్లా

**జనాభా:** 7,95,332
**విస్తీర్ణం:** 2236 చ.కి.మీ.
**రెవెన్యూ డివిజన్లు:** పెద్దపల్లి, మంథని
**మండలాలు:** 14
**భూకమతాల సంఖ్య:** 1,28,421
**రెవెన్యూ గ్రామాలు:** 215
**గ్రామ పంచాయతీలు:** 208


రామగిరి ఖిల్లా

**పెద్దపల్లి డివిజన్**
**ఆర్డీవో నెం. 7995070704**

| | |
|---|---|
| పెద్దపల్లి | 7995070757 |
| సుల్తానాబాద్ | 7995070672 |
| జూలపల్లి | 7995070733 |
| ఎలిగైడ్ | 7995070729 |
| ధర్మారం | 7995070725 |
| అంతర్‌గావ్ | 7995070721 |
| ఓదెల | 7995070749 |
| పాలకుర్తి | 7995070753 |
| కాల్వశ్రీరాంపూర్ | 7995070769 |
| రామగుండం | 7995070765 |

**మంథని డివిజన్**
**ఆర్డీవో నెం.7995070705**

| | |
|---|---|
| కమాన్‌పూర్ | 7995070737 |
| రామగిరి | 7995070761 |
| మంథని | 7995070741 |
| ముత్తారం | 7995070745 |

# రాజన్న సిరిసిల్ల జిల్లా

**జనాభా:** 5,52,037
**విస్తీర్ణం:** 2019 చ.కి.మీ
**రెవెన్యూ డివిజన్లు:** 1
**మండలాలు:** 13
**భూకమతాల సంఖ్య:** 147938
**రెవెన్యూ గ్రామాలు:** 171
**గ్రామ పంచాయతీలు:** 255



**సిరిసిల్ల డివిజన్**
**ఆర్డీవో నెం. 9844804356**

| | |
|---|---|
| సిరిసిల్ల | 7337074446 |
| కోనరావుపేట | 7337404446 |
| వేములవాడ | 7337234446 |
| వేములవాడ(రూ) | 7337284446 |
| బోయిన్‌పల్లి | 7337034446 |
| రుద్రంగి | 7330964446 |
| ముస్తాబాద్ | 7337454446 |
| తంగళ్లపల్లి | 7337414446 |
| ఎల్లారెడ్డిపేట్ | 7337434446 |
| చందుర్తి | 9676993162 |
| గంభీరావుపేట్ | 9676993154 |
| ఎల్లంతకుంట | 9490167825 |
| వీరన్నపల్లి | 9490163834 |

# కామారెడ్డి జిల్లా

**జనాభా:** 972625
**విస్తీర్ణం:** 3667 చ.కి.మీ
**రెవెన్యూ డివిజన్లు:** 3
**మండలాలు:** 22
**మున్సిపాలిటీలు:** కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి
**రెవెన్యూ గ్రామాలు:** 473
**గ్రామ పంచాయతీలు:** 526


దోమకొండ కోట

**కామారెడ్డి డివిజన్**
**ఆర్డీవో నెం. 9491036892**

| | |
|---|---|
| కామారెడ్డి | 9491036938 |
| బిక్నూర్ | 9491036941 |
| రాజంపేట | 9492022127 |
| బీబీపేట్ | 9492022973 |
| దోమకొండ | 9491036940 |
| మాచారెడ్డి | 9491036939 |
| రామారెడ్డి | 9492022329 |

**బాన్సువాడ డివిజన్**
**ఆర్డీవో నెం. 9492022593**

| | |
|---|---|
| బాన్సువాడ | 9491036921 |
| బిర్కూర్ | 9491036920 |
| బిచ్‌కుంద | 9491036923 |
| జుక్కల్ | 9491036925 |
| మద్నూర్ | 9491036924 |
| నిజాంసాగర్ | 9491036927 |
| నస్రుల్లాబాద్ | 9491036921 |
| పెద్దకొడపగల్ | 9848757004 |
| పిట్లం | 9491036926 |

**ఎల్లారెడ్డి డివిజన్**
**ఆర్డీవో నెం. 9492022119**

| | |
|---|---|
| ఎల్లారెడ్డి | 9491036928 |
| గాంధారి | 9491036931 |
| లింగంపేట్ | 9491036930 |
| నాగిరెడ్డిపేట్ | 9491036929 |
| తాడ్వాయి | 9491036932 |
| సదాశివనగర్ | 9491036937 |

## ఇనాం భూములు

పూర్వం రాజులు, చక్రవర్తులు, నిజాం సర్కారు, జాగీర్దారులు, సంస్థానాధీశులు తమకు అందించిన సేవలకు గాను కొంతమందికి భూములను బహుమతిగా ఇచ్చారు. ఈ విధంగా దానం పొందిన భూములు ఇనాం భూములుగా రికార్డుల్లో నమోదు చేశారు. ఇనాం భూములకు తెలంగాణ ప్రాంతంలో ఓ.ఆర్.సి. సర్టిఫికెట్లు ఇచ్చారు. అయినా ఇప్పటికీ తెలంగాణ ప్రాంతంలో కొన్ని వేల ఎకరాల ఇనాం భూములు సెటిల్ కాలేదని కోనేరు రంగారావు కమిటీ నివేదిక తేల్చింది.

**ఇనాం భూములు కొనుగోలు చేస్తే పట్టా వస్తుందా?**
ఇనాం భూములు సొంతంగా అనుభవించవచ్చు కానీ అన్యాక్రాంతం చేయడానికి వీలు లేదు. ఇనాం భూములు రద్దు చేసిన తర్వాత చట్ట ప్రకారం ఆక్యుపెన్సీ రైట్స్(అధీన హక్కు పత్రం, ఓ.ఆర్.సి.) సర్టిఫికెట్ పొందవచ్చు. అప్పుడు సర్వ హక్కులు వస్తాయి. ఇనాందారు తన ఇనాం భూమిని అప్పటి విలువ ప్రకారం పూర్తి క్రయ ధనం పొంది మరొకరికి విక్రయించినట్లయితే ఆ భూమిని కొనుగోలు చేసిన వ్యక్తినే ఇనాందారుగా పరిగణించి ఓ.ఆర్.సి పట్టా మంజూరు చేస్తారు.

**ఇనాం భూములను అమ్ముకోవచ్చా?**
ఇనాం భూములను అనుభవించాలి కానీ అన్యాక్రాంతం చేయరాదు. న్యాయబద్ధంగా ఇనాం భూములకు పట్టా పొందిన తరువాత ఆ భూమిపై పూర్తి యాజమాన్య హక్కులు వస్తాయి. అటు తరువాత వాటిని అమ్ముకోవచ్చు.

## గిరిజనుల భూములు

గిరిజనులకు ప్రధాన జీవనాధారం భూమి, అడవులే. గిరిజనుల భూములను అన్యాక్రాంతం కాకుండా రక్షించడానికి ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ప్రాంతాల భూ బదలాయింపు నిషేధ చట్టం - 1959 అమలులోకి తెచ్చారు. ఈ చట్టాన్ని 1970, 71, 78 సంవత్సరంలో సవరణలు తీసుకొచ్చారు. ఈ చట్టం తెలంగాణలో 1963 నుంచి అమలులోకి వచ్చింది.

**షెడ్యూల్డ్ ప్రాంతంలో గిరిజనేతరులు భూములు కొనవచ్చా ?**
షెడ్యూల్డ్ ప్రాంతాలలోని భూమితో సహా ఇతర స్థిర ఆస్తులను గిరిజనులు మాత్రమే పొందటానికి అర్హులు. గిరిజనేతరులు షెడ్యూల్డ్ ప్రాంతాలలోని భూమి కాని మరే స్థిరాస్తిని కాని కొనుగోలు లేదా మరే ఇతర మార్గాల ద్వారా పొందడానికి వీలు లేదు. ఆ విధంగా పొందడం నేరం కూడా.

**గిరిజనుల భూములు అన్యాక్రాంతం అయితే ఎలా ?**
ఒకవేళ గిరిజనుల భూములు అన్యాక్రాంతం అయినట్లయితే ఏజెన్సీ కోర్టులో విచారణ చేసి, ఎల్.టి.ఆర్ చట్ట ఉల్లంఘన జరిగినట్లయితే ఆ భూమిని తిరిగి గిరిజనులకు అప్పగించాలి.

**షెడ్యూల్డ్ ప్రాంతాలు అంటే ఏమిటి? గిరిజన ప్రాంతాలన్నా, షెడ్యూల్డ్ ప్రాంతాలన్నా ఒకటేనా?**
భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్‌లో పేర్కొన్న ప్రాంతాలను షెడ్యూల్డ్ ప్రాంతాలు అంటారు. గిరిజనులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ప్రత్యేకమైన చట్టాలు, పరిపాలనా అందించడం కోసం ఆ ప్రాంతాలను రాజ్యాంగంలోని షెడ్యూల్‌లో పొందుపరచడం జరిగింది. అందుకే వీటిని షెడ్యూల్డ్ ప్రాంతాలు అని అంటారు. గిరిజనులు ఎక్కువగా ఉండే ప్రాంతాలు కాబట్టి వీటిని గిరిజన ప్రాంతాలు అని కూడా అంటారు.

**ఎల్.టి.ఆర్ చట్టం అంటే ఏమిటి?**
షెడ్యూల్డ్ ప్రాంతాలలో గిరిజనుల భూములు మరియు ఇతర స్థిరాస్తులు గిరిజనేతరుల చేతికి వెళ్లకుండా రక్షణ కల్పించడం కోసం చేసిన చట్టమే గిరిజన భూముల బదలాయింపు నిషేధ చట్టం - 1959. ఈ చట్టాన్నే ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ రెగ్యులేషన్ (ఎల్‌టీఆర్) అని కూడా అంటారు.

## 1-బి రిజిస్టర్ (ఆర్‌ఓఆర్)

తెలంగాణ రైట్స్ ఇన్ ల్యాండ్, పట్టాదారు పాసు పుస్తకాలు చట్టం- 1971లో అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం సర్వే సెటిల్మెంట్ కమిషనర్ జారీ చేసిన నోటిఫికేషన్ తరువాత, రికార్డింగ్ అథారిటీ భూమి హక్కుదారుల నుండి ఫారం-1లో క్లెయిమ్‌లను స్వీకరిస్తారు. వీటిని బహిరంగ విచారణ జరిపి ఫారం-1లో డ్రాఫ్ట్ భూమి హక్కుల రికార్డ్ తయారు చేస్తారు. ఈ డ్రాఫ్ట్ రికార్డును గ్రామంలో ప్రచురించి అభ్యంతరాలు ఏమైనా ఉన్నట్లయితే వాటిపై విచారణ జరిపి భూమి హక్కుల రికార్డును తయారుచేస్తారు. ఈ తయారుచేసిన భూమి హక్కుల రికార్డును (ఫారం-1) బట్టి పట్టాదారు వారిగా ఫారం-1బి రిజిస్టరు తయారుచేస్తారు. రిజిస్టరు ఆధారంగా పట్టాదారు పాసు పుస్తకం తయారుచేసి సంబంధిత భూమి హక్కుదారులకు ఇస్తారు.

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 1బి రిజిస్టరు లోని తప్పులను సవరించి, కొత్త పాసు పుస్తకం, టైటిల్ డీడ్ కలిపి ఒకే పుస్తకంగా ప్రతి భూయజమానికి అందజేసారు.
- 2017 లో తెలంగాణ రైట్స్ ఇన్ ల్యాండ్ మరియు పట్టాదారు పాసు పుస్తకాలు చట్టం, 1971 కి సవరణ చేసి కంప్యూటర్‌లో పొందుపరిచిన 1బి కి కుడా చట్టబద్దత కల్పించడం జరిగింది.
- 1బి రిజిస్టరు నందు మొత్తం 15 కాలమ్‌లు ఉంటాయి.
- గ్రామంలో ఒక భూమి యజమానికి ఎంత భూమి ఉన్నదో ఖాతా నెంబర్ వారిగా తెలియజేసేదే 1బి రిజిస్టరు.
- ఈ రిజిస్టర్ నందు ఖాతా నెంబర్ వారిగా భూయజమాని పేరు, ఏ ఏ సర్వే నెంబర్ల నందు ఎంత విస్తీర్ణం కలిగి ఉన్నారో తెలియజేస్తుంది.
- భూయజమానికి 1బి రిజిస్టరు లో పేరు నమోదు చేసిన తరువాతనే పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారు.

www.udyogakranthi.com వెబ్‌సైట్‌లో తెలంగాణ రెవెన్యూ మాసపత్రిక, ఉద్యోగ క్రాంతి ఇ-మ్యాగజైన్‌లు చదవగలరు.

# తెలంగాణ రెవెన్యూ

మాసపత్రిక





ఎవరైనా వారి వృత్తిని సంపూర్ణంగా నిర్వహించాలంటే వారు మానసికంగా, ఆరోగ్యపరంగా ధృడంగా ఉండాలి. అందుకే ఉద్యోగుల్లో మానసిక స్థైర్యం నింపడానికి, మానసిక సమస్యల నుంచి దూరం చేయడానికి ప్రతీ నెల తెలంగాణ రెవెన్యూ మాసపత్రికలో ప్రత్యేక ఆర్టికల్స్ ప్రచురితమవుతున్నాయి. కుటుంబ బాంధవ్యాలు మెరుగుపర్చుకోవడం, పిల్లల పెంపకంలో జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. అందుకే ప్రతీ నెల ఫ్యామిలీ పేరుతో ప్రత్యేక ఆర్టికల్స్ ప్రచురిస్తోంది. ఇందులో కుటుంబపరంగా ఉపయోగపడే వివిధ అంశాలు ఉంటాయి. కల్తీ లేని ఆహారం కోసం ఇంటి వద్దనే పండించుకునేందుకు వీలుగా ఇంటిపంట పేరుతో ప్రత్యేక ఆర్టికల్స్‌ను ప్రతినెల అందిస్తోంది.

- వి.లచ్చిరెడ్డి, ఎడిటర్
డిప్యూటీ కలెక్టర్

## 2020

## జులై

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| | | | 1 | 2 | 3 | 4 |
| 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 |
| 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 |
| 26 | 27 | 28 | 29 | 30 | 31 | |

## ఆగస్టు

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| 30 | 31 | | | | | 1 |
| 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 |
| 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 |
| 23 | 24 | 25 | 26 | 27 | 28 | 29 |

### సెలవు దినాలు

20. బోనాలు
31. వరలక్ష్మీ వ్రతం



### ఫసలీ సంవత్సరం


